క్లుప్తంగా

ఎస్సీ, ఎస్టీ కేసుపై విచారణ



ఎరుకల చెరువులో గొడవ జరిగిన పొలం వద్ద విచారిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

కృష్ణగిరి: మండల పరిధిలోని ఎరుకలచెరువులో ఈ నెల 18న నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుపై బుధవారం పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసులు గ్రామంలో విచారణ చేపట్టారు. పొలం సరిహద్దు విషయంలో ఎస్సీలు, బీసీ సామాజిక వర్గాల మధ్య జరిగిన ఘర్షణ జరిగింది. ఎస్సీలపై దాడిచేసిన బీసీ వర్గానికి చెందిన ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు పొలం వద్దకు డీఎస్పీ వెళ్లి విచారణ చేపట్టారు. ఈయన వెంట ఎస్‌ఐ చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

నేటి నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం'

తుగ్గలి: మండల పరిధిలోని కోతికొండలో గురువారం ఉదయం 7గంటలకు, సాయంత్రం ఎద్దులదొడ్డిలో శుక్రవారం ఉదయం ఎద్దులదొడ్డిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జిట్టా నాగేష్ యాదవ్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హాజరై గడప గడపనూ సందర్శిస్తారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



హొళగుందలోని ఈర్లకట్ట వద్ద చేతి పంపునకు మరమ్మతులు చేయిస్తున్న దృశ్యం

హొళగుంద: వేసవిని దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ సెక్రటరి రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన సర్పంచ్ చలవాది రంగమ్మ సూచన మేరకు హొళగుందలోని ఈర్లకట్ట పరిసర కాలనీల్లో చెడిపోయిన చేతిపంపులకు మరమ్మతు పను లు, ఆయా వీధుల్లో పైప్‌లైన్ లీకేజీలు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.

సంక్షేమ పథకాలపై సమీక్ష



మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్

చిప్పగిరి: మండలంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనులపై బుధవారం స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ అధికారులతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు తీరు, జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలపై ఆరా తీశారు. అనంతరం స్థానిక కేజీబీవీ పాఠశాలను ఎంపీడీఓ సుధాఖర్ రాజు, ఎంఈఓ మస్తాన్ రావుతో కలిసి తనిఖీ చేశారు.


అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం



మంటలను ఎలా అదుపు చేయాలో ప్రదర్శిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎమ్మిగనూరుటౌన్: ఆసుపత్రుల్లో సిబ్బంది అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ఫైర్‌ఆఫీసర్ రామాంజినేయులు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని శ్రీశక్తి నర్సింగ్‌హోం ఆవరణలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపులోకి తెచ్చే విధానాలను డెమో ద్వారా వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు గౌడప్పగౌడ్,ఆస్పత్రి సిబ్బందిపాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నాగన్న (ఫైల్)

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నాగన్న (59) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. నాగన్న పొలం పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా వ్యవసాయ బోరుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య నరసమ్మ, కుమారు డు హనుమంతు ఉన్నారు. కుమారుడి ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళీమోహన్ తెలిపారు.

ఔను.. అది హత్యే!

- హతుడు జొన్నగిరి వాసి శంకర్‌నాయక్
- గొంత కోసి హతమార్చిన వైనం
- రైలుపట్టాలపై వేసి ఆత్మహత్యగా చిత్రీకరించేయత్నం
- వివాహేతర సంబంధం, వడ్డీ వ్యాపారమే కారణం

పామిడి: ఈ నెల 10న స్థానిక రైలు పట్టాలపై వ్యక్తి మొండెం లభ్యమైన కేసులో మిస్టరీ వీడింది. ఇది ఆత్మహత్య కాదని, హత్యగా పోలీసులు నిర్ధారించారు. ఇందుకు సంబంధించి పామిడి సీఐ కిరణ్ కుమార్‌రెడ్డి, గుత్తి రైల్వే పోలీసులు సంయుక్తంగా విచారణ చేపట్టారు.

ఏం జరిగింది?

ఈ నెల 10వ తేదీన పామిడిలోని ఎద్దులపల్లి రోడ్డు రైల్వేగేట్ ఎల్‌సీ 143 సమీపంలో ఓ వ్యక్తి మొండెం లభ్యమైంది. తల లేదు. మృతదేహం పడి ఉన్న తీరును బట్టి హత్యగా అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి కింద గుత్తి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పామిడి సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గుంతకల్లు రైల్వే సీఐ నగేష్‌బాబు నేతృత్వంలో ముమ్మర దర్యాప్తు సాగించిన జీఆర్పీ సిబ్బంది.. ఈ కేసులో మిస్టరీని ఛేదించారు.

హతుడు ఎవరు?

తొలుత పట్టాలపై తలలేని మొండెం లభ్యం కావడంతో ఈ కేసు దర్యాప్తు రైల్వే పోలీసులకు పెను సవాల్‌గా మారింది. జీఆర్పీ సీఐ నగేష్‌బాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు కొనసాగించారు. మొండాన్ని కొద్ది దూరం వరకూ లాక్కొచ్చి అక్కడ పడేసినట్లుగా ఆనవాళ్లను పోలీసులు గుర్తించారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో తొలుత గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి... దర్యాప్తులో కర్నూలు జిల్లా జొన్నగిరికి చెందిన శంకర్‌నాయక్‌గా నిర్ధారించారు.

ఎందుకు హతమార్చారు?

శంకర్‌నాయక్ వడ్డీ వ్యాపారం సాగించేవాడిగా తెలుస్తోంది. ఈ క్రమంలో వడ్డీకి ఇచ్చిన డబ్బు తిరిగి చెల్లించని ఓ మహిళను లోబర్చుకుని తన శారీరక అవసరాలు తీర్చుకునేవాడు. ఈ విషయం శంకర్‌నాయక్ భార్యకు తెలిసి గొడవ చేయడంతో సదరు మహిళ తన పుట్టింటికి చేరుకుంది. అయినా శంకర్‌నాయక్ ఆమెను డబ్బు కోసం వేధిస్తూ వచ్చాడు. ఇదే అతని హత్యకు దారి తీసింది.

ఎలా చేశారు?

పామిడి మండలం రామగిరి గ్రామానికి చెందిన మంగల నారాయణ, నారాయణమ్మ దంపతుల రెండో కుమార్తె రాజేశ్వరి అలియాస్ రాజీ (29)ని పదేళ్ల క్రితం జొన్నగిరికి చెందిన కేశవయ్యకు ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. మూడేళ్ల క్రితం కరోనా కారణంగా కేశవయ్య మృతి చెందాడు. ఆ సమయంలో కుటుంబ పోషణ భారం కావడంతో శంకర్‌నాయక్ వద్ద లక్ష రూపాయలను అప్పుగా రాజీ తీసుకుంది. ఈ అప్పు వసూలు చేసుకునే క్రమంలో ఆమెను శంకర్ నాయక్ లోబర్చుకుని శారీరక అవసరాలు తీర్చుకునేవాడు. ఏడాది క్రితం ఈ విషయం తెలుసుకున్న శంకర్‌నాయక్ కుటుంబసభ్యులు నిలదీయడంతో రాజీ ఆ గ్రామాన్ని విడిచి పుట్టింటికి చేరుకుని, వితంతువైన తల్లితో కలసి జీవిస్తోంది. అయితే అప్పు పేరుతో ఆమెను శంకర్‌నాయక్ వెన్నాడడం వీడలేదు. తరచూ రామగిరికి వచ్చి రాజీని కలసి డబ్బు గురించి నిలదీస్తూ తన అవసరాలు తీర్చుకుని వెళ్లేవాడు. చివరకు శంకర్‌నాయక్ వేధింపులు తారాస్థాయికి చేరుకోవడంతో ఎలాగైనా అతన్ని అడ్డుతొలగించుకోవాలని రాజీ, ఆమె తల్లి భావించారు. బాకీ డబ్బు ఇస్తామంటూ నమ్మించి శంకర్‌నాయక్‌ను రామగిరికి రప్పించిన రాజీ.. తల్లి నారాయణమ్మ సాయంతో ఈలకత్తి, కత్తులతో శంకర్‌నాయక్ గొంతుకోసి హతమార్చింది. అనంతరం మృతదేహాన్ని తీసుకువచ్చి పట్టాలపై పడేసి వెళ్లారు. పక్కా ఆధారాలతో నిందితులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేస్తున్నారు. అయితే శంకర్‌నాయక్ తల ఎక్కడుందనేది స్పష్టత రాలేదు. గొంతు కోసిన తర్వాత తల కొంచెం మొండెనికి అతుక్కొని ఉండగానే రైలు పట్టాలపై పడేసినట్లు పోలీసుల విచారణలో రాజీ తెలిపినట్లు సమాచారం. మాయమైన తల కోసం పోలీసులు గాలిస్తున్నారు.



రైలు పట్టాలపై పడి ఉన్న శంకర్‌నాయక్ మృతదేహం (ఫైల్)



మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్ తల్లి షేక్ బగిలి రబియాబీ(78) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి బుధవారం ఎస్‌బీ మన్సూర్ స్వగృహానికి వెళ్లి రబియాబీ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. – గోనెగండ్ల

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం

మద్దికెర : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ విజయుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్ భద్రయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని మద్దికెర, బసినేపల్లి, ఎం.అగ్రహారం గ్రామాలలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాల గురించి వివరించారు. అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని వారు తెలిపారు. ఆయా కుటుంబాల యాజమాన్యాల అనుమతితో వారి ఇళ్లకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అతికించారు.

ఉపాధి కూలీలు నిబంధనలు పాటించాలి



పనులు పరిశీలిస్తున్న అధికారులు

మద్దికెర : మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలో కూలీలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎంపీడీఓ నరసింహమూర్తి సూచించారు. మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామ పరిసరాలలో జరుగుతున్న ఫారం ఫండ్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ఉదయం త్వరగా వచ్చి పనులు పూర్తి చేసుకుని వెళ్లాలన్నారు. కూలీలకు సకాలంలో వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈయన వెంట ఏపీఓ రవీంద్రనాథ్ ఉన్నారు.

ముస్లింలకు సేవాదళ్ రంజాన్ తోఫా



రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్న మురళీధర్‌రెడ్డి

పత్తికొండ రూరల్: పత్తికొండలోని 700మంది ముస్లిం కుటుంబాలకు పోచిమిరెడ్డి సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.మురళీధర్‌రెడ్డి రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరీ కల్యాణమండపంలో సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తల్లి వైఎస్.విజయమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ముస్లింలతో కలిసి మురళీధర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం (ఒక చీర, బియ్యం, చెక్కెర, శనగబేడలు, ఖర్జూరం, సేమియా, మంచినూనె, గరంమసాల)తో కూడిన కిట్లను పంపిణీ చేశారు.

ముస్లింలకు రంజాన్ తోఫా

మద్దికెర : మండల పరిధిలోని హంప గ్రామంలోని ముస్లింలకు సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పోచంరెడ్డి మురళీధర్‌రెడ్డి మంగళవారం రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం ఎంతో పుణ్యకార్యమన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి జరుపుకునేది రంజాన్ పండుగ అన్నారు. కార్యక్రమంలో మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంసెట్‌కు ఉచిత శిక్షణ

ఆదోని రూరల్ : భీమా ఇంజినీరింగ్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఎంసెట్‌కు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల సెక్రటరీ పి.విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం తెలిపారు. స్థానిక నేషనల్ స్కూల్‌లో బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బైపీసీ, ఎంపీసీ పూర్తి చేసిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలకు సెల్:7660011182,76600111 44 నంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

24 నుంచి ఎల్లార్తిలో క్రికెట్ టోర్నీ

హొళగుంద: ఎల్లార్తి గ్రామంలో ఈ నెల 24 నుంచి అర్జున్ యువసేన ఆధ్వర్యంలో ఎస్ఎస్‌పీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు వాల్మీకి అర్జున్, దోర్నాల షేక్షావలి తదితరులు బుధవారం తెలిపారు. విజేతలకు వరుసగా రూ.15 వేలు, రూ. 10 వేలు బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ నెల 23వ తేదీ లోపల ఎంట్రీ ఫీజు రూ.1,100 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9440176986, 6304464939 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆ కళాశాలపై చర్యలు తీసుకోండి

ఎమ్మిగనూరుటౌన్: ఇంటర్‌బోర్డ్ అనుమతి, గుర్తింపు లేకుండా పట్టణంలో ప్రారంభించిన జీనియస్ గ్లోబల్ జూనియర్ కళాశాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎజాజ్‌అహమ్మద్‌కు ఎస్ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అనంత్‌కుమార్, విజయ్, వికాస్, విష్ణు, హర్ష పాల్గొన్నారు.

క్రికెట్ విజేత ఇంగళదహాళ్

హొళగుంద: కర్ణాటకలోని సిరుగుప్ప తాలూకా బంద్రాళు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో హొళగుంద మండలం ఇంగళదహాళ్‌కు చెందిన కేసీ తిమ్మారెడ్డి జట్టు విజేతగా నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బంద్రాలు, ఇంగళదహాళ్ కేసీటీఆర్ జట్ల మధ్య హోరాహోరీగా పోటీ జరగగా కేసీటీఆర్ జట్టు విజయం సాధించింది. జట్టుకు కర్ణాటక నిర్వాహకులు రూ. 15 వేల నగదును బహుమతిగా అందజేశారు.

మోదీని గద్దె దింపుదాం

హొళగుంద: ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీని గద్దెదింపుదామని వామపక్ష పార్టీల నాయకులు పిలునిచ్చారు. బుధవారం హొళగుందలో ఈనెల 30వ తేది వరకు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టే ప్రచారభేరికి సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. సీపీఎం మండల కార్యదర్శిలు వెంకటేష్,, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు పెద్యాట శ్రీరంగ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రంగన్నపాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగుదాం

ఆలూరు: మాల కులస్తులు ఐక్య మత్యంతో ముందుకు సాగుదామని జిల్లా మాల సంఘం అధ్యక్షుడు మహానంది పిలుపుఇచ్చారు. ఆలూరులో వాసవీకల్యాణ మండపంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన మాలకులస్తులతో ఆయన సమావేశమైయ్యారు. మహనంది మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని చిన్నారులను చదివించుకోవడానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో వీరేష్, నాగరాజ్, వెంటేష్, రామాంజనేయులు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి నేడే ఆఖరు

గోనెగండ్ల: మండల కేంద్రం గోనెగండ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 20వ తేదీ ఆఖరు అని పాఠశాల ఎస్ఓ విద్యావతి బుధవారం తెలిపారు. కేజీబీవీలో 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ఫస్టియర్ (ఎంపీసీ మాత్రమే)లో 40 సీట్లు ఉన్నాయన్నారు. అనాథ పిల్లలు, బడి బయట, బడిమానేసిన పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలోని పేద బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఏప్రిల్ 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండ టౌన్ : పట్టణానికి చెందిన 30 కుటుంబాలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. చాకలి వీధికి చెందిన చాకలి వీరేష్, ఎల్లప్ప, రాజేష్, విజయ్, రంగమ్మ, నరసమ్మ, పార్వతి, నరసింహ, సూరి, రవి, అంజి, ఎల్లప్ప, ఉదయ్, పవన్, వినయ్, రాము తదితరులు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్..

ఇఫ్తార్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. పట్టణంలో షాదీఖానాలో ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇచ్చారు. అంతకు ముందు ముస్లిం మత్త పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు.

టార్పాలిన్ల పంపిణీ



టార్పాలిన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

మద్దికెర: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి కూలీలకు వేసవి నేపథ్యంలో ఉపాధి కూలీల సౌకర్యార్థం టార్పాలిన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి 140 టార్పాలిన్లు మంజూరయ్యాయన్నారు. వేసవి నేపథ్యంలో ఉపాధి కూలీల సౌకర్యార్థం ఉపశమనం పొందేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, ఏపీఓ రవీంద్రనాథ్, టీఏ రాఘవేంద్ర, ఎంపీటీసీ రామకృష్ణ వైఎస్సార్‌సీపీ నాయకుడు రేవప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజ్‌కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న డీఈ గురుప్రసాద్

మద్దికెర : జగనన్న కాలనీలతో పాటు సొంత స్థలాలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డీఈ గురుప్రసాద్, ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే విద్యుత్, నీటి సౌకర్యం వంటి సౌకర్యాలు కల్పించామని, త్వరలో సీసీరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

సమయస్ఫూర్తితో ప్రమాదాల నివారణ



అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు మంటలార్పే విధానాన్ని డెమో చేయిస్తున్న ఫైర్ అధికారులు

ఆలూరు రూరల్: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టాలు నివారించవచ్చని ఆలూరు ఫైర్ అధికారి ఖాద్రి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం సీహెచ్‌సీలో విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ లక్ష్మీనారాయణ సమక్షంలో సిబ్బందికి డెమో ద్వారా చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరుగుతాయని, ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



గోకులపాడులో ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

కృష్ణగిరి: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని సచివాలయ కన్వీనర్లు ప్రభాకర్‌రెడ్డి, నీలకంఠి తిమ్మరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామంలో బుధవారం వారు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని కోరారు. ఆయా కుటుంబాల యాజమాన్యాల అంగీకారం మేరకు వారి ఇళ్లకు జగనన్న మా నమ్మకం స్టిక్కర్లను అతికించారు.

మఠం భక్తులకు నీటి సౌకర్యం



పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

చిప్పగిరి: మండలంలోని ఏరూరు గ్రామంలో ఉన్న ఉమాపతి స్వామి మఠం దగ్గర నీటి సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. సమస్యను సర్పంచ్ వెంకట లక్ష్మి, జెడ్పీటీసీ విరుపాక్షి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన జెడ్పీ నిధులతో బుధవారం పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సేనాపతి, ఈశ్వరయ్య, మల్లేష్, రాజన్న ప్రసాద్, వీరాంజనేయులు, రామ గిరి, హనుమంతు, ఖాజావలి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాలతో కలిగిన ప్రయోజనాన్ని లబ్ధిదారులకు తెలియజేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండ రూరల్ : జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మర్రిమాన్‌తండా, ఒంటిగుడిసెతండా గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. చక్రాళ్ల సర్పంచ్ పూరి శ్రీరాములుతో కలిసి ఇంటింటికీ తిరిగి నాలుగేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలనువివరించారు. అదేవిధంగా ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన పథకాల వివరాల బుక్‌లెట్‌లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శకంగాటి శ్రీదేవి మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా జగనన్న ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, బీసీ సెల్ డైరెక్టర్ సోమశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, పెద్దహుల్తి నాగరాజు, రంగానాయక్, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ ఫలాలు

నందవరం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడి ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రం నందవరంలో వార్డు ఇన్‌చార్జీలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు- నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశా రు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేశప్పగౌడ, ఎల్లాగౌడ, దత్తత్రేయ గౌడ, ముత్తన్న, సరళ విజయన్న, చాంద్‌తాత తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో 'జగనన్నే మా భవిషత్తు'

హొళగుంద: మండల పరిధిలోని పెద్దగోనెహాళ్, మార్లమడికి, నెరణికి, లింగంపల్లి, కోగిలతోట తదితర గ్రామాలలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు 'జగనన్నే మా భవిషతు–మా నమ్మకం' కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తలారి పాండురంగ, వెంకట్రాముడు, ఎంపీటీసీ మల్లికార్జున తదితరులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు.

వృత్తివిద్య కోర్సులపై అవగాహన పెంపొందించుకోవాలి

నందవరం : విద్యార్థులు వృత్తివిద్య (వొకేషనల్) కోర్సులపై అవగాహన పెంపొందించుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని ముగతి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ 9వ తరగతి వొకేషనల్ కోర్సు విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా వొకేషనల్ ట్రైనర్ జి.ప్రత్యూష ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పోస్టాఫీసును సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. ఫీల్డ్ విజిట్, పారిశ్రామిక సందర్శనలతో విద్యార్థులు కోర్సులపై అవగాహన పెంచుకుంటారని తెలిపారు. పోస్టాఫీసులో బ్యాంక్ సేవలు, తపాలా సేవలు, బీమా ఇన్సూరెన్స్‌లు వంటి సేవలపై దృష్టి సారించారని పేర్కొన్నారు.



ఎమ్మిగనూరు పోస్టాఫీసును సందర్శించిన ముగతి మోడల్ స్కూల్ విద్యార్థుల దృశ్యం